బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞలు

గద్వాల, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి పాతబస్టాండ్ వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడిబాట ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకత, సాధించిన ప్రగతిని వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో డీఈవో ఇందిర, డీవైఎస్‌వో ఆనంద్, గద్వాల మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్, ఎంఈవో సురేశ్ విద్యాశాఖ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి

ఖిల్లాఘణపురం, జూన్ 6: ఈ నెల 19 వరకు కొనసాగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకటాచారి, ఎంఈవో ఉషారాణి ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బడిబాట సన్నాహక సమావేశాన్ని గురువారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో పాఠశాలల హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, పూర్వ విద్యార్థుల సహకారంతో గ్రామాల్లో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, జూన్ 6: 2024-25సంవత్సరానికిగానూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఆయా ప్రాఠశాలల్లో ప్రారంభమయ్యాయి. కొంకలలో హెచ్‌ఎం వెంకటనర్సమ్మ, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం పుష్పలత, ఎంవీ ఫౌండేషన్ హన్మిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, దస్తగిరమ్మ, ఎంవీ ఫౌండేషన్ బడేసాబ్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఏఏపీసీ చైర్మన్, ఎస్‌హెచ్‌జీఎస్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే శాంతినగర్‌లో హెచ్‌ఎం శామ్యూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి శాంతిరాజు పాల్గొన్నారు. విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలని, ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అజయకుమారి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

అయిజ, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని ఎంఈవో నర్సింహులు తల్లిదండ్రులను కోరారు. గురువారం అయిజతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తనూర్ బడిబాటలో పాల్గొన్న ఎంఈవో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆంగ్ల బోధన అంశాలను వివరించారు. ఉచిత పాఠ్య, నోట్‌పుస్తకాలు, విద్య, మధ్యాహ్న భోజనం, క్రీడలు నిర్వహిస్తుందని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు తిమ్మారెడ్డి, సర్వేశ్వరాచారి, ఉపాధ్యాయులు ఏబేలు, లక్ష్మారెడ్డి, మల్లేశ్, రవి, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడిలోనే ఒత్తిడిలేని విద్య

ధరూరు, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి, భారం లేని విలువలతో కూడిన విద్యనందిస్తారని అందరని మన పిల్లలని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఐకేపీ మహిళా సంఘాలు సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం ప్రతాపరెడ్డి పాల్గొనగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడారు.కార్యక్రమంలో సీసీ జయరాజ్, వీవోఏ పద్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఖాజాబీ, సరోజమ్మ, యూత్ ఈదన్న, సురేశ్, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలి

మల్దకల్, జూన్ 6 : బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఎంఈవో సురేశ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడీడు బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం ఏఏపీసీ సభ్యులు, వీవోలచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం సురేశ్, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవపాడు మండలంలో..

మానవపాడు, జూన్ 6: మండలంలో ఆయా గ్రామాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ పిల్లలను పనికి పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని తల్లితండ్రులకు సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు.

జిల్లాకేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్

ఉండవెల్లిలో బడిబాట ర్యాలీ

ఉండవెల్లి, జూన్ 6: మండలంలోని తక్కశిల, ప్రాగటూర్, శేరుపల్లి, మారమునగాల, కంచుపాడు, చిన్న ఆముదాలపాడు, ఉండవెల్లి, భైరాపురం, బస్వపురం, పుల్లూరు, కలుగోట్ల, బొంకూరు, మెన్నిపాడు, ఇటిక్యాలపాడులో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా హెచ్‌ఎంల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి తల్లిదండ్రులకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు.

గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, జూన్ 6 : మండలంలోని పూడూరు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ శశికళ, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు సుభాన్, గ్రామస్తులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

వీపనగండ్ల, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. మండలకేంద్రంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాఠశాల ఉపాధ్యాయులు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యాసేవలను తల్లిదండ్రులకు వివరించి పిల్లలను చేరిపంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎంలు మంజుల, నాగేశ్వరమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జూన్ 6: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంతోపాటు దవాజీపల్లి, తండాలో ఎంఈవో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల సమీపంలో ఈజీఎస్ పనిప్రదేశాల్లో ఈజీఎస్ కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. తెల్లరాళ్లపల్లితండా, కదిరేపాడు తదితర గ్రామాల్లో బడిబాటపై ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బద్రూనాయక్, మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, జూన్ 6 : బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో జయశంకర్ హెచ్‌ఎంలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హెచ్‌ఎంల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హెచ్‌ఎం సి.శివయ్య అధ్యక్షత వహించగా స్టాఫ్ సెక్రటరీ బి.గిరిరాజాచారి తెలుగు పండిత్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఐకేఎఫ్ ఏపీఎం నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, అంగన్‌వాడీ సిబ్బంది, హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జూన్ 6 : తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్‌ఎం రమాకాంత్ అన్నారు. బడిబాటలో భాగంగా గురువారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి మండలకేంద్రంతో పాటు, తాడిపర్తిలో ఇంటింటికి తిరిగి బడి బయటి పిల్లలను గుర్తించారు. అదే విధంగా స్థానిక పాఠశాలలో 6నుంచి 10 వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఐదో తరగతి పూర్తయిన విద్యార్థులను చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాందేవ్‌రెడ్డి, శేషయ్య, హమీద్, నాగరాజు, సునీత, దేవి అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జూన్ 6 : బడిబాట కార్యక్రమాన్ని పెబ్బేరు మండలంలో విజయవంతం చేయాలని ఎంపీడీవో రవీందర్, ఎంఈవో జయరాములు కోరారు. గురువారం రంగాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. అలాగే, పెబ్బేరులో ప్రధానోపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.

మల్దకల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈవో సురేశ్

ఉత్తనూర్‌లో పాల్గొన్న ఎంఈవో నర్సింహులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు

వీపనగండ్లలో బడిబాట పాల్గొన్న ఉపాధ్యాయ బృందం

రూ.4లక్షల ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, జూన్ 6: మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన సాయిప్రకాశ్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.4లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. ఇందుకు సంబంధించిన ఎల్‌వోసీని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయుడు గురువారం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు గజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, తిరుపాల్, మహేశ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

లాభసాటి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

స్థాయీ సంఘ సమావేశాల్లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

- జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

వనపర్తి, జూన్ 6 : రైతులకు అధిక దిగుబడులు సాధించే లాభసాటి వ్యవసాయంపై అధికారులు అవగాహన కల్పించాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి సూచించారు. గురువారం జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన 3,4 స్థాయీ సంఘ సమావేశాలకు జెడ్పీ సీఈవోయాదయ్యతో కలిసి జెడ్పీ చైర్మన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్థాయీ సంఘ సమావేశాల్లో వ్యవసాయం, విద్యాశాఖలపై అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, జెడ్పీటీసీలు రఘుపతిరెడ్డి, శివరంజని, డీఏవో చంద్రశేఖర్, ఉద్యానవన జిల్లా అధికారి సురేశ్, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, భూగర్భజలాల అధికారి మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజన్ ఆమోల్ పవార్ పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్‌కు సన్మానం

ర్యాంక్ సాధించిన హర్షితషాలినీని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మల్దకల్, జూన్ 6 : మండలంలోని నీలపల్లి గ్రామానికి చెందిన రమేశ్, ఆనందమ్మల కుతూరు హర్షిత షాలినీ నీట్ ఫలితాల్లో 341వ ర్యాంకు సాధించింది. విషయం తెలుసుకున్న మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్, మోషన్న, ఆంజనేయులు, కన్నా, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాశ్, ఏసురాజు గురువారం విద్యార్థిని శాలువా, పూలమాలతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

అయిజ రూరల్, జూన్ 6: మండలంలోని నౌరోజీక్యాంప్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం హెచ్‌ఎం భద్రయ్య ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో అమ్మ-ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పార్వతి, ఉపాధ్యాయులు శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, జూన్ 6: ఏకరూప దుస్తులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో అశోక్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన ఏకరూప దుస్తులను మహిళా సంఘాల సభ్యుల నుంచి పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రవీణ, హెచ్‌ఎంలు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలకు యూనిఫాంలు

మల్దకల్, జూన్ 6 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం విద్యార్థుల యూనిఫాంలను ఎంఈవో సురేశ్ ఆధ్వర్యంలో మండలంలోని హెచ్‌ఎంలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, సమాఖ్య సభ్యులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ: వ్యక్తి మృతి

గద్వాల అర్బన్, జూన్ 6 : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. గద్వాల రూరల్ ఎస్సై పర్వతాలు కథనం మేరకు ధరూరు మండల కేంద్రానికి చెందిన బొప్పల లక్ష్మన్న గురువారం ఉదయం బైక్‌పై టీవీని తీసుకొని రిపేర్ నిమిత్తం గద్వాల బయలు దేరాడు. గద్వాల మండలం గోనుపాడు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో లక్ష్మన్నకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఏరియ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. లక్ష్మన్న కుమారుడు బొప్పల నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు, జూన్ 6 : ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గురువారం పట్టణంలోని ఏపీవో కార్యాలయం, తాసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన నిర్వహించిన వారు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీ విధానంపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ కూలీలకు ప్రతివారం డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇప్టూ నాయకులు హన్మంతు, సామేలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీకి ఏర్పాట్లు పూర్తి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జోగుళాంబ గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, అధికారులు

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, జూన్ 6 : జిల్లాలో ఈనెల 9వ తేదీన నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు 17 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, వానకాలం సాగుపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి వీసీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 17పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ఉదయం 9 నుంచి 9:30 గంటల వరకు అభ్యర్థులకు అనుమతి ఉందన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి పరికరాలకు అనుమతి లేదని, జిరాక్స్ కేంద్రాలు మూసివేయడం వంటి చర్యలు చేపట్టామన్నారు. అలాగే జిల్లాలో అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అనంతరం ప్రధాన కార్యదర్శి శాంతకుమారి,మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. సకాలంలో మంచి వర్షాలు కురువగానే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లాలో 14 కేంద్రాల్లో..

గద్వాల, జూన్ 6: గ్రూప్-1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ తెలిపారు. గురువారం టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్లు, కస్టోడియన్‌లతో జూన్ 9న నిర్వహించే గ్రూప్-1పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధివిధానాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 9న ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 14 సెంటర్లు ఏర్పాటు చేశామని, 5,233 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షను ఎలాంటి తప్పిదాలు లేకుండా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్‌గా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ విధులు నిర్వహిస్తారని తెలిపారు. ముగ్గురు రూట్ అధికారులతోపాటు నలుగురు ఫ్లయింగ్‌స్క్వాడ్స్, 51మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 14 మంది అబ్జర్వర్‌లు, 14మంది వివిధ శాఖల అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రీజినల్ కోఆర్డినేటర్ రామ్మోహన్, డీఎస్పీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

గట్టు, జూన్ 6 : మండలంలోని బింగిదొడ్డితండా, చాగదోణలలోని అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర టీం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించారు. పిల్లల ఎదుగుదలకు బాలామృతాన్ని ఉపయోగించాలని కోరారు. టీం నుంచి హర్ ప్రీత్, ప్రముఖ్, భాస్కర్ వచ్చినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాసంతి తెలిపారు.

విత్తన నమూనాలు సేకరణ

మానవపాడు, జూన్ 6: విత్తన విక్రయ కేంద్రాల్లో విత్తనాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం బోరవెల్లి, మానవపాడులోని గ్రోమోర్ సెంటర్లలో విత్తనాల నమూనాలను సేకరించినట్లు పేర్కొన్నారు. మానవపాడులో కంది, పత్తి 4 శాంపిల్లు, బోరవెల్లిలో పత్తి 1 శాంపిల్ సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. వాటి రిజల్ట్ 20రోజుల్లో వస్తుందని తెలిపారు. రైతులు విత్తనాలు ప్రభుత్వ లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని అలాగే ప్రతి ఒక్కరూ రసీదు పొందాలని ఏవో సూచించారు.

సీడ్‌పత్తి పనుల్లో పిల్లలు కనిపించొద్దు

కేటీదొడ్డి, జూన్ 6 : కాటన్ సీడ్ క్రాసింగ్ పనులు పిల్లలతో చేయిస్తే రెండేండ్ల పాటు జైలుశిక్షతో పాటు రూ.50 వేలు జరిమానా విధిస్తామని ఎంపీడీవో రాములునాయక్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కాటన్ సీడ్ ఆర్గనైజర్స్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 6 నుంచి 18 ఏండ్ల పిల్లల జాబితా తీసుకొని ప్రతి ఇంటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడికి తీసుకురావాలన్నారు. తాము కూడా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్గిస్తామని సీడ్ ఆర్గనైజర్లు హామీ ఇచ్చారు.

విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

అయిజ, జూన్ 6: విత్తనాలను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే విత్తన చట్టాల మేరకు డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ నియోజకవర్గ టాస్క్‌ఫోర్స్ టీం సభ్యుడు నాగేశ్వర్‌రావు డీలర్లను హెచ్చరించారు. గురువారం అయిజలోని కోరమాండల్ విత్తన దుకాణాన్ని ఏవో శంకర్‌లాల్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ టీం సభ్యుడు మాట్లాడుతూ.. వానకాలంలో ప్రధానంగా పత్తిసాగు అధిక సంఖ్యలో సాగు చేస్తున్నారని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేసేందుకు వెనుకాడమన్నారు. ప్రస్తుత వానకాలంలో డిమాండ్‌కు తగ్గట్లు విత్తనాలను అందుబాటులో ఉంచామన్నారు. అధిక ధరల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీడ్స్ దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ డీలర్లకు తగు సూచనలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు ఒరిజినల్ రసీదులను తప్పనిసరిగా పొందాలన్నారు. లూజు విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో కొనకూడదన్నారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు పట్టికలో పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలను అందుబాటులో ఉంచాలి

గట్టు, జూన్ 6: విత్తనాలు, ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ విజయ్‌కుమార్ వ్యవసాయాధికారులకు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలోని చాంబర్‌లో